సాక్షి చిత్తూరు

సోమవారం । 19 । ఫిబ్రవరి । 2024



ఎంఎస్ఎంఈలతో ఉపాధి

పలమనేరు ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈల ద్వారా ఎంతో మందికి ఉపాధి లభించింది. - 8లో



తెప్పపై గోవిందుడి అభయం

గోవిందరాజ స్వామి పుష్కరిణిలో తెప్పలపై పార్థసారథి అలంకరణలో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. - 8లో



ఆటో బోల్తా: ఆరుగురికి గాయాలు

ఆటో బోల్తాపడి ఆరుగురికి గాయాలైన సంఘటన ఆదివారం చౌడేపల్లె మండలంలో చోటుచేసుకుంది. - 8లో

న్యూస్‌రీల్

నేడు కలెక్టరేట్‌లో స్పందన

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. గైర్హాజరైతే శాఖాపరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

పోలీసుశాఖలో..

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ఏఆర్ పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ జాషువా తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై వినతులు అందించవచ్చని, ఎలాంటి విషయమైనా నేరుగా తమకు తెలియజేయవచ్చన్నారు.

ఎన్నికల శిక్షణకు జాయింట్ కలెక్టర్



జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : తిరుపతి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణకు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు హాజరుకానున్నారు. తిరుపతి జిల్లాలోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న శిక్షణలో జేసీ ఈ నెల 19 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పాల్గొననున్నారు. జేసీతో పాటు చిత్తూరు జిల్లా నుంచి పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓలు శిక్షణకు హాజరుకానున్నారు. త్వరలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల విధుల నిర్వహణపై ఆర్వో, ఏఆర్‌ఓలకు శిక్షణ ఇచ్చి తరువాత పరీక్షలు నిర్వహిస్తారని కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు.

జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా స్థాయి ఖోఖో జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శరత్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో ఆదివారం ఖోఖో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీల్లో పలు ప్రాంతాలకు చెందిన మహిళల, పురుషుల జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఇందులో ప్రతిభ చాటిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. పురుషుల జట్టులో 15 మందిని, మహిళల జట్టులో 15 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారు ఈ నెల 24 నుండి 26 వ తేదీ వరకు తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మనక్‌కు నగరి విద్యార్థి



తయారు చేసిన పరికరాన్ని చూపుతున్న విద్యార్థి

నగరి : రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌మనక్ పోటీలకు నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడకు చెందిన సీజీ షారిని ఎంపికైంది. స్థానిక ఎస్వీ విద్యానికేతన్‌లో 8వ తరగతి చదువుతున్న షారిని తడి బట్టలలోని నీటిని పిండడానికి పరికరాన్ని తయారుచేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ ప్రయోగాన్ని చేసిన విద్యార్థిని, గైడ్‌టీచర్‌గా కవితను హెడ్‌మాస్టర్ పెరుమాళ్ అభినందించారు.

బలిజ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో ఆదివారం బలిజ సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామదాసును ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శులుగా రెడ్డెప్ప, కోలా కిరణ్, విశ్వనాథ్, కిషోర్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందించారు.

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 22వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 29 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభంకానున్న నేపథ్యంలో ముందుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గురువారం వేకువజామున సుప్రభాతంతో శ్రీవారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం జరిపించనున్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టనున్నారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు అధికారులు వెల్లడించారు.



ఆనందం: మనవడిని చూసి చేయి ఊపుతూ మద్దతు తెలుపుతున్న వృద్ధురాలు

- దద్దరిల్లిన రాప్తాడు
- సీమవాసుల సమరోత్సాహం
- మార్మోగిన జగన్నినాదం
- అడుగడుగునా నీరాజనం
- అంచనాలకు మించి తరలివచ్చిన జనం
- సీఎంతో జతకలిసిన లక్షలాది గొంతుకలు

రాప్తాడులో జన సునామీ ఎగసిపడింది. సంక్షేమ ప్రదాతను చూసి ఉప్పొంగి పోయింది. అభిమాన నాయకుడితో జతకలిసింది. జయహో జగన్ అంటూ మార్మోగించింది. మా నమ్మకం నువ్వేనంటూ హోరెత్తించింది. ప్రతిపక్షాలకు వణుకు పుట్టించేలా రణ నినాదం చేసింది. వై నాట్ 175 అంటూ నలుదిక్కులా నినదించింది. పెత్తందారులతో పోరుకు 'సిద్ధం' అని ప్రకటించింది. ప్రతిపక్షాల నక్కజిత్తులను చిత్తు చేస్తామని స్పష్టం చేసింది. వైఎస్సార్ సీపీ శ్రేణులను సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రాయలసీమ స్థాయి 'సిద్ధం' సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

జన సునామీ





రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు పోటెత్తిన జనవాహినిలో ఓ భాగం (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం: ప్రతి పేద బాగుండాలని పరితపించారాయన. ఎక్కడా అవినీతికి తావులేకుండా ఇంటింటికీ సంక్షేమ పథకాలు చేరవేశారాయన. పార్టీలు, కులాలు, మతాలు అనే తేడా లేకుండా కోట్లాది మందికి మేలు చేకూర్చాయన. మరి అలాంటి వ్యక్తి స్వయంగా తమ ప్రాంతానికే వస్తే ఇంకేమైనా ఉందా. అభిమానం తరంగమైపోదూ! సరిగ్గా అదే జరిగింది. సార్వత్రిక ఎన్నికలకు సమరశంఖం మోగిస్తూ రాప్తాడులో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' సభకు జనం పోటెత్తారు. రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో అతి పెద్ద ప్రజా సభకు రాప్తాడు వేదికైంది. సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు పార్టీ శ్రేణులే కాకుండా జనం భారీగా తరలివచ్చారు. సునామీని తలపించారు. అంతులేని అభిమానాన్ని చాటారు. తండోపతండాలుగా వచ్చిన జనసందోహంతో సభా స్థలం కిక్కిరిసిపోయింది. ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు ఇంత పెద్ద స్థాయిలో జనం పోటెత్తడం బహుశా ఇదే ప్రథమం!

మండుటెండను సైతం లెక్కచేయకుండా..

రాయలసీమ పరిధిలోని 52 అసెంబ్లీ నియోజకవర్గాలు, 7 పార్లమెంట్ నియోజక వర్గాల నుంచి వందలాది బస్సులు, వేలాది వాహనాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమాన నేత రాక కోసం ఎదురు చూశారు. 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సభా స్థలం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకే జనంతో నిండిపోయింది. దీంతో చాలామంది జాతీయ రహదారిపై నిల్చునే సీఎం ప్రసంగాన్ని విన్నారు. వచ్చిన వారికి అసౌకర్యం కలగకుండా గ్యాలరీల వద్ద చల్లని మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచారు.

పంచ్ డైలాగ్‌లతో దద్దరిల్లిన సభ

సీఎం జగన్ తన ప్రసంగంతో శ్రేణులను హోరెత్తించారు. దాదాపు 75 నిమిషాల పాటు ప్రసంగించిన ఆయన.. గత 57 నెలల్లో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలను వివరించారు. మధ్యమధ్యలో పదునైన పంచ్ డైలాగ్‌లతో అందరినీ ఆకట్టుకున్నారు. 'విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరుగుతున్న యుద్ధం.. 'సీమ'లో సముద్రం లేకపోవచ్చు.. కానీ నేడు రాప్తాడులో జన సముద్రం చూడొచ్చు.. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో తిరుగుతూ ఉండాలి. సైకిల్ ఎప్పుడూ బయట ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్‌లో ఉండాలి'' అంటూ ఆయన పేల్చిన పంచ్ డైలాగ్‌లకు లక్షలాది గొంతుకలు అనుకూలంగా ప్రతిధ్వనించాయి. ''చొక్కా మడతేసి.. బాబు కుర్చీని సైతం మడతేసి చీపురుతో ఊడ్చి వాళ్ల పార్టీని మడతేయడానికి సిద్ధంగా ఉన్నారా?' అని సీఎం జగన్ అన్నప్పుడు 'మేమూ సిద్ధమే' అంటూ గొంతెత్తారు. ముఖ్యమంత్రి ప్రసంగించినంత సేపూ ఈలలు, చప్పట్లతో మద్దతు పలికారు. 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేయకపోగా అవినీతి, అభూత కల్పనలతో పాలన సాగించారని విమర్శించినపుడు 'నిజం' అంటూ ప్రజలు మద్దతు తెలిపారు. పెత్తందార్లు, పేదవారికి మధ్య జరిగే యుద్ధానికి 'సిద్ధమా' అని సీఎం జగన్ అన్నప్పుడు 'సిద్ధం' అంటూ నినదించారు.

నడిచొచ్చి.. ఉత్సాహం నింపి

మధ్యాహ్నం 3.40 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం జగన్ వేదికపై ఉన్న నాయకులను పేరుపేరునా పలకరించారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభా స్థలం మొత్తం కవర్ చేస్తూ ఫ్యాన్ ఆకారంలో ఏర్పాటు చేసిన వాక్ వే వద్దకు చేరుకున్నారు. 10 నిమిషాల పాటు ప్రజలందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగి ఉత్సాహం నింపారు.



మేమూ నీవెంటే...

కిటకిటలాడిన బోయకొండ





బోయకొండలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు, ఆలయంలో భక్తుల రద్దీ

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేక పూలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా ముస్తాబుచేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయంలో ఒక్కసారిగా భక్తులు పెరగడంతో క్యూలన్నీ నిండి కిటకిటలాడాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఆలయ ఈఓ చంద్రమౌళి పర్యవేక్షించారు. భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

పరిశుభ్రతను పాటించాలి

బోయకొండ ఆలయం పరిసర ప్రాంతాల్లో భక్తులు పరిశుభ్రతను పాటించాలని చైర్మన్ నాగరాజారెడ్డి సూచించారు. క్యూలల్లో భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద చిన్న బోగం సమర్పించే ప్రదేశంలో తనిఖీ చేశారు. ఎక్కడ పడితే అక్కడ భక్తులు చెత్త వేయరాదని, చెత్తకుండీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెంగాళమ్మకు స్వర్ణాభరణాలు



కాసుల హారం అందిస్తున్న దాతలు

సూళ్లూరుపేట : పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి సూళ్లూరుపేటకు చెందిన సున్నం ఏడుకొండలు అనే దాత కుటుంబీకులతో కలిసి 95 గ్రాముల బంగారు కాసుల హారం వితరణగా అందించారు. ఆదివా రం ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు అందజేశారు. అలాగే శ్రీసిటీలో పనిచేస్తున్న శంకర్ అనే దాత 7 గ్రాముల బంగారు తాళిబొట్లు రెండు, ఒక నల్లపూసల దండను అమ్మవారికి విరాళంగా అందించారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు అవకాశం



మాట్లాడుతున్న డీఈఓ దేవరాజు

చిత్తూరు కలెక్టరేట్ : విద్యా హక్కు చట్టం ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని డీఈఓ దేవరాజు తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాథ, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల పిల్లలు ఈ పథకానికి అర్హులని వివరించారు. ఆసక్తి ఉన్న వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణకు తల్లిదండ్రుల ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, భూమి హక్కుల పత్రం, జాబ్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్ బిల్లు, రెంటల్ అగ్రిమెంట్ కాపీల్లో ఏదైనా ఒకటి జత చేయాలి. జనన ధ్రువీకరణ పత్రం కూడా సమర్పించాలి. ఈ నెల 23 నుంచి మార్చి 14వ తేదీ వరకూ అభ్యర్థులు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మార్చి 20 నుంచి 22 వరకూ గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీ విద్యార్థుల అర్హతలను నిర్ధారిస్తారని చెప్పారు. ఏప్రిల్ 1న మొదటి విడత లాటరీ ఫలితాలు ప్రకటిస్తారని చెప్పారు. ఏప్రిల్ 2 నుంచి 10వ తేదీ వరకూ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను నిర్ధారిస్తారన్నారు. ఏప్రిల్ 15న రెండో విడత లాటరీ ఫలితాలు ప్రకటించి, ఏప్రిల్ 16 నుంచి 23 వరకూ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను కల్పిస్తారని డీఈఓ తెలిపారు.

ఆధ్యాత్మిక వెలుగులు

చంద్రబాబు హయాంలో గుళ్ల గోపురాలను కూల్చేశారు. అభివృద్ధి పేరుతో గుడిలోని లింగాలనే మింగేశారు. స్వామి ఆస్తులను అప్పనంగా దోచేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విలువైన భూములను కాజేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆలయాభివృద్ధికి కంకణం కట్టుకుంది. నూతన ఆలయాలకు పురుడు పోయించింది. జీర్ణోద్ధరణ పనులు పుంజుకున్నాయి. గత నాలుగేళ్లుగా ఆలయాలకు పూర్వ వైభవం చేకూరింది.

- జిల్లాలో నూతన ఆలయ నిర్మాణాలకు పెద్ద పీట
- జీర్ణోద్ధరణ పనులకు రూ.కోట్లలో వ్యయం
- పక్కాగా ఆలయ లెక్కలు, పర్యవేక్షణ



జీర్ణోద్ధరణ పనుల అనంతరం చౌడేపల్లెలోని మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం

నియోజకవర్గం	అభివృద్ధి చేసిన ఆలయాల సంఖ్య
చిత్తూరు	3
జీడీనెల్లూరు	15
కుప్పం	7
నగరి	5
పలమనేరు	4
పుంగనూరు	10
పూతలపట్టు	3
మొత్తం	47

చిత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక దేవదాయశాఖ పరిధిలోని ఆలయాలు అభివృద్ధి చెందాయి. కొత్తగా ఆలయాలు నిర్మితమయ్యాయి. అలాగే పాత ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయి. జిల్లా దేవదాయశాఖ పరిధిలో మొత్తం 55 ఆలయాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సీజీఎఫ్ నిధుల కింద 47 పనులు మంజూరు చేసింది. మొత్తం 13 ఆలయ పనులు పూర్తి కాగా, 27 ఆలయాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏడు పనులు ప్రారంభం కావాల్సి ఉంది. 47 పనులకు గాను రూ.54.59 కోట్ల నిధులు మంజూరు చేయగా, ఇందులో ఇప్పటి వరకు రూ.25.89 కోట్ల మేర వ్యయం చేశారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తే రూ.21.51 కోట్ల మేర ప్రభుత్వం చెల్లించనుంది. దీంతో పాటు 6 ఆలయాల అభివృద్ధి పనులకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చు చేశారు. టీటీడీ, శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయాలు లేని గ్రామాల్లో దేవతామూర్తుల ఆలయాలను నెలకొల్పారు. తద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆలయాలపై ఉన్న భక్తి భావాన్ని, చిత్తశుద్ధిని చాటుకుంది.

టీడీపీ కుట్రలు అనేకం

వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణ, చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని టీడీపీ, ఎలాగైనా ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని శతవిధాలుగా కుట్రలు చేసింది. ఇందులో భాగంగానే ఆలయాల్లో విగ్రహాలు ధ్వంసం చేసి, రథాలను తగులబెట్టి మత కల్లోలం సృష్టించింది. విగ్రహాలు చోరీ, హుండీలు ఎత్తుకెళ్లడం వంటివి కూడా చేయించింది. వెంటనే అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. దీంతో టీడీపీ చేస్తున్న నీచ రాజకీయాలు, మతకల్లోలాలకు అడ్డుకట్టపడింది.

పకడ్బందీగా లెక్కలు

దేవదాయశాఖలోని ఆలయాలు, భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. ఆలయ ఆస్తుల ఆక్రమణలపై గురి పెట్టింది. కమిటీ ద్వారా ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టింది. దీంతో జిల్లాలోని పలు ఆలయాలు ధూపదీప నైవేద్యాలతో తులతూగుతున్నాయి. ఆలయ లెక్కలు, వ్యయం, జమలపై దృష్టి సారించింది. ఆడిట్ వ్యవస్థను పటిష్టం చేసింది. తద్వారా అధికారుల్లో కాస్త వణుకు పుట్టుకుంది.

అభివృద్ధికే ప్రాధాన్యత



"జిల్లాలో కొత్తగా నిర్మించిన ఆలయాలతోపాటు పురాతన ఆలయాలు కూడా అభివృద్ధికి నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఈ ఫలితంగానే ఆలయాలకు పూర్వ వైభవం వచ్చింది. జీర్ణోద్ధరణ పనులు ఎప్పటికప్పుడు పూర్తయ్యాయి. బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగిపోతున్నాయి. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తాం. భక్తులకు మంచి వసతులతో కూడిన స్వామి దర్శనం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం.

– ప్రసన్న లక్ష్మి, జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్

రోబో ట్రాక్ విజేత 'తిరుపతి ఐఐటీ'



రోబోలను రూపొందిస్తున్న విద్యార్థులు

తిరుపతి(అలిపిరి): తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులుగా ఇంజినీరింగ్ , పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహించిన రోబో ట్రాక్- 2024 పోటీల్లో తిరుపతి ఐఐటీ థండర్ బోల్ట్ బృందం విజేతగా నిలిచింది. తిరుపతి-ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్, తిరుపతి-చాప్టర్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన పోటీల్లో ఏపీ, కర్ణాటక నుంచి నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా లైన్ ఫాలోయింగ్ రోబోట్లు రూపొందించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన థండర్ బోల్ట్ బృందానికి సైన్సు సెంటర్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ చేతుల మీదుగా రూ.5 వేల నగదు, ట్రోఫీ, ప్రశంసాపత్రం అందించారు. ఐఐఐటీ ఒంగోలుకు చెందిన నూబ్ రోబోట్ బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి రూ. 3 వేలు నగదు, ట్రోఫీ, ప్రశంసాపత్రం అందజేశారు. బెంగళూరులోని రామయ్య పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎస్- లాజిక్స్‌కు తృతీయ బహుమతి లభించింది. కార్యక్రమంలో ఎస్వీయూ మాజీ వీసీ రాళ్లపల్లి రామమూర్తి, క్యూరేటర్ సుదీప్తో సాహా పాల్గొన్నారు.

తెలుగు భాష పరిరక్షణ మనందరి బాధ్యత


సన్మాన గ్రహీతలతో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకులు

పలమనేరు: తెలుగుభాష పరిరక్షణ మనందరి బాధ్యతగా తీసుకోవాలని పట్టణ సమీపంలోని కళామందిరంలో ఆదివారం జరిగిన మాతృభాష పరిరక్షణ సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు. జాతీయ స్థాయి కవితల పోటీలో ప్రతిభచూపిన 40మంది కవులు, రచయిత లను సంస్థ కార్యదర్శి పుష్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ అంతర్జాతీ య మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తొలుత మన ఇంటినుంచే మొదలు కావాలన్నారు. ముఖ్యంగా తెలుగు భాషా అభ్యున్నతికోసం రచయితలు, కవులు, భాషాభిమానులు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రచయితలు, కవులు తులసీనాథం నాయుడు, మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, డా.నారాయణస్వామితోపాటు మురళీనాథ్, విమల,వాణి, నవీన్, సౌమిత, మొహిదీన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

నాగలాపురం : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఎంపికైన జట్లు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నదొరై సుధా, ఎంపీపీ శ్యామ్, సచివాలయ కన్వీనర్ దేశప్పన్ పాల్గొన్నారు.

సేవకు వందనం


వలంటీర్లను సన్మానించి, గిఫ్ట్ బ్యాగ్‌లను అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

"ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వలంటీర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరి ఇంటి ముంగిటకే చేరుస్తున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. కోవిడ్ కష్టాల్లోనూ ప్రాణాలకు తెగించి సేవలందించారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ.. ఉత్తమ పనితీరును కనబరుస్తున్న వలంటీర్లే మా బలం.. బలగం" అని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతి ఎస్వీయూ ఆడిటోరియంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని సేవా సైనికులను ఘనంగా సత్కరించారు.

- రాష్ట్రం గర్వపడేలా వలంటీర్ వ్యవస్థ
- సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- చంద్రగిరి నియోజకవర్గంలోని 2,137 మంది వలంటీర్లకు ఘన సత్కారం

తిరుపతి రూరల్: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్న వలంటీర్ల సేవలు మరువలేమని తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు.ఆదివారం తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 2,137 మంది వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి తమ సొంత నిధులతో ప్రతి వలంటీరుకు రెండు వస్తువులతో కూడిన బహుమతులను అందించారు. అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన అంటే నేరుగా ప్రజలకు సేవ చేయడమనే గుర్తించి, అవినీతికి తావులేని వలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వెల్లడించారు. కోవిడ్ మహమ్మారి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న విపత్కర పరిస్థితుల్లోనూ ప్రా ణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన జగనన్న సైన్యానికి సెల్యూట్ అని చెప్పారు. వలంటీర్లను చూసి రాష్ట్రం గర్విస్తోందన్నారు. ఈ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రశంసలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దగ్గర నుంచి పరిశీలిస్తోంది, పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తోంది వలంటీర్లే అని వివరించారు. ప్రభుత్వంపై ఎవరు నిందలు వేసినా నిజాలు చెప్పగలిగిన సత్యసారథులు వలంటీర్లే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లని, మీరే ఆత్మీయ బంధువులని తెలిపారు. వేకువజామునే సామాజిక పింఛన్లు అందిస్తున్న సమాజ సేవకులు వలంటీర్లు అని ప్రశంసించారు. నాలుగేళ్లలో ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే రూ.2,187 కోట్ల విలువైన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంలో వలంటీర్ల పాత్ర కీలకమని వివరించారు.

ఆదరించిన వారికి అండగా ఉందాం..

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు సేవలు అందించేందుకే ప్రత్యేకంగా వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన పాలనాదక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వ్యక్తిత్వ వికాసనిపుణుడు చిరంజీవి కొనియాడారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం అందించి ఆదరించిన జగనన్నకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంతో వలంటీర్లు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తుడా వీసీ డాక్టర్ వెంకటనారాయణ, డీఎల్‌డీఓ సుశీలాదేవి పాల్గొన్నారు.


ఎస్వీయూ ఆడిటోరియంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు

ఐరాల మండలంలో ఏనుగుల బీభత్సం


ఏనుగులు తొక్కేసిన వరి పంట

ఐరాల: మండలంలోని గూబల వారిపల్లెలో శనివారం రాత్రి ఏనుగులు బీభత్సం సృష్టించాయి. చంద్రకు చెందిన మామిడి, కొబ్బరి చెట్లను విరిచేశాయి. గుర్రప్పకు చెందిన కొబ్బరి చెట్లను నాశనం చేశాయి. కౌలు రైతులు కిరణ్, హనుమంతుకు చెందిన వరి పంటను తొక్కేశాయి. మరో రైతుకు చెందిన మామిడి చెట్ల కొమ్మలను విరిచేసి, వరి పంటను తొక్కి నాశనం చేశాయి. సుమారు రూ.30 వేల వరకు పంట నష్టం వాటిలినట్లు బాధిత రైతులు తెలిపారు. సమాచారం అందుకున్న వేదగిరివారిపల్లె ఫారెస్టు బీటు అధికారి లావణ్య గ్రామానికి చేరుకుని బాణసంచా పేల్చి ఏనుగులను అడవిలోకి మళ్లించారు. ప్రస్తుతం ఏనుగుల గుంపు కల్లూరు అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు ఆమె తెలిపారు.

గున్న ఏనుగు కళేబరం లభ్యం


అటవీ ప్రాంతంలో లభ్యమైన గున్న ఏనుగు కళేబరం

చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని కూచువారిపల్లి అటవీ ప్రాంతంలో ఏడాది వయస్సు ఉన్న గున్న ఏనుగు కళేబరాన్ని కూంబింగ్ నిర్వహిస్తున్న అటవీ అధికారులు ఆదివారం గుర్తించారు. 20 రోజులుగా 18 ఏనుగుల గుంపు యల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. మృతి చెందిన గున్న ఏనుగు ఆ గుంపునకు చెందినదిగా భావిస్తున్నారు. ఆ కళేబరానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. తల్లి నుంచి విడిపోవడం కానీ, అనారోగ్యంతో కానీ 10 రోజుల కిందట మృతి చెందినట్లు ఎఫ్ఆర్‌వో దత్తాత్రేయ తెలిపారు.

కారు బోల్తా వ్యక్తి మృతి

పుంగనూరు: మండలంలోని సుగాలిమిట్ట వద్ద ఆదివారం వేకువజామున కారు బోల్తాపడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బెంగళూరులో నివాసం ఉన్న మునెప్ప కుమారుడు ధృవరాజ్(44) సొంత పనులపై శనివారం రాత్రి పుంగనూరు చేరుకున్నాడు. పనులు ముగించుకుని వేకువజామున మదనపల్లెకి బయల్దేరాడు. మార్గ మధ్యంలోని సుగాలిమిట్ట వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గోడను ఢీకొని కారు బోల్తా పడటంతో ధృవరాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా : ఆరుగురికి తీవ్రగాయాలు


క్షతగాత్రులకు వైద్యసేవలందిస్తున్న వెంకటరమణ

చౌడేపల్లె: మండలంలో అదుపుతప్పి ఆటో బోల్తా కొట్టిన సంఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు, పెద్దకంపల్లెకు చెందిన నరసింహులు (50), శంకరమ్మ (45), లక్ష్మమ్మ (42), గుర్ర మ్మ. (40) నారాయణమ్మ(55), డ్రైవర్ దాదేపల్లెకు చెందిన మసాయిద్(32) దాదేపల్లె వద్ద చింతకాయలును ఒబ్బిడి చేయడానికి ఆటోలో బయల్దేరారు. మార్గమధ్యంలో గడ్డంవారిపల్లె మార్గం పెద్దకంపల్లె వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. గాయపడిన ఆరుగురిని 108 సిబ్బంది చౌడేపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆస్పత్రిలో డాక్టర్ అందుబాటులో లేకపోగా గడ్డంవారిపల్లె సచివాలయం ఏఎస్ఎం రమణ మణి, ఆశ కార్యకర్తతోపాటు నైట్ వాచ్‌మన్ వెంకటరమణ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, మదనపల్లెకు తరలించారు.

ముక్కంటి ఆలయ పైకప్పు మరమ్మతులు


పనులు ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయ పైకప్పు మరమ్మతు పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఆలయ పైకప్పు లీకేజీ కారణంగా భక్తులు ఇబ్బంది పడుతుండడంతో ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వరరావు సుమారు రూ.4కోట్ల వ్యయంతో మరమ్మతులు చేయించేందుకు ముందుకువచ్చారు. ఈ సందర్భంగా దాత, కుటుంబీకులకు ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరరావు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. వారికి దక్షిణామూర్తి వద్ద ప్రత్యేక ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ పైకప్పు వద్దకు చేరుకుని మరమ్మతు పనులు ప్రారంభించారు.

సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

నాగలాపురం : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఎంపికైన జట్లు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నదొరై సుధా, ఎంపీపీ శ్యామ్, సచివాలయ కన్వీనర్ దేశప్పన్ పాల్గొన్నారు.

తెప్పలపై గోవిందుడి వైభవం

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం సాయంత్రం తెప్పపై రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథిస్వామి విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 9.45 నుంచి 10.30 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు.అనంతరం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి తెప్పపై కొలువుదీరి పుష్కరిణిలో ఐదు ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల భక్తి సంకీర్తనలు, భజనలు ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, ఆలయ ఏఈఓ ముని కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలతో ఉపాధికి ఊతం

- పరిశ్రమల శాఖ మాజీ మంత్రి సొంత ఇలాఖాలో నాడు నిర్లక్ష్యం
- నేడు పలమనేరులో 130కిపైగా ఎంఎస్ఎంఈలు
- యజమానులుగామారి పదిమందికి ఉపాధి కల్పిస్తున్న వైనం


పలమనేరు సమీపంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఏపీఐఐసీ నిర్మించిన రోడ్లు, డ్రైన్లు, కరెంట్ సౌకర్యాలు

పలమనేరు: ఇటీవల పలమనేరు పట్టణంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా బహిరంగ సభలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డెప్ప మాట్లాడుతూ పలమనేరు ఎమ్మెల్యేగా ఫ్యాను గుర్తుపై గెలిచి టీడీపీలో పరిశ్రమల శాఖా మంత్రి అయిన మాజీ మంత్రి అమరనాథరెడ్డి తన సొంత నియోజకవర్గంలో ఎందుకు పెద్దపరిశ్రమను ఒక్కటైనా పెట్టలేదని ప్రశ్నించారు. ఆయన మాటలు విన్న జనం ఎంపీ చెప్పింది నిజమేకదా కనీసం ఓ గార్మెంట్స్ పెట్టినా వెయ్యిమందికి ఉపాధి దొరికేది కదా అన్న చర్చ మొదలైంది. పరిశ్రమల శాఖమంత్రిగా నాడు అమరనాథరెడ్డి చేయలేకపోయింది నేటి జగనన్న పాలనలో సుసాధ్యమైంది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాకతో....

మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ నిరుద్యోగులకు వరంలా మారాయి. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం లభిస్తోంది. దీంతో పరిశ్రమలకు యజమానులుగా మారిన ఎందరో పదిమందికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులను నింపుతున్నారు. జిల్లాలోని పడమటి ప్రాంతమైన పలమనేరులో ఎక్కువగా వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ పెద్దపరిశ్రమలు అంతంత మాత్రమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏపీఐఐసీ (ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్)ల ద్వారా ఎంఎస్ఎంఈలను బాగా ప్రోత్సహించింది. ఈ నేపథ్యంలో పలమనేరు మున్సిపాలిటీ, గంగవరం మండల పరిధిలోని 25 ఎకరాల్లో 130కుపైగా ఎంఎస్ఎంఈలు ఏర్పాటయ్యాయి.

ఎస్టేట్‌లో రూ.4 కోట్లతో సదుపాయాలు

ఇక్కడి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో బీటీ రోడ్లు, డ్రైన్లు, ఎలక్ట్రిఫికేషన్ కోసం ఏపీఐఐసీ రూ.4 కోట్లను వెచ్చించింది. దీంతో చక్కటి తారు రోడ్లు, కరెంట్ సౌకర్యం, డ్రైన్లు చక్కగా దర్శనమిస్తున్నాయి. ఆటోనగర్‌లో 294 మందికి, ఎంఎస్ఎంఈ ద్వారా 130 మందికి స్థలాలను కేటాయించారు. ఇందులో 80 శాతం మంది ఇక్కడ నిర్మాణాలను చక్కగా చేపడుతున్నారు. ఇక్కడ ఇంజినీరింగ్, కెమికల్స్, ఉడ్, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, పేపర్, పల్ప్, సిమెంట్ బ్రిక్స్, సిల్క్‌రీలింగ్, ఆహార ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలున్నాయి.


ఎస్సీ, ఎస్టీల పరిశ్రమలకు మూడేళ్ల గడువు పొడిగింపు

ఇందులో ఎక్కువశాతం మంది ఎస్సీ, ఎస్టీలకు స్థలాలను కేటాయించారు. వారి ఆర్థిక స్తోమత కారణంగా గతంలో పరిశ్రమల నిర్మాణానికి ఇచ్చిన గడువును ఈ ప్రభుత్వం మరో మూడేళ్లు పొడిగించింది. దీంతో వారు మాత్రం నిర్మాణాలను ఇంకా చేపడుతున్నారు. వీరిలో ఎవరైనా స్థలాన్ని ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే విక్రయించేలా నిబంధనలున్నాయి. వీరు ఇతరులకు స్థలాన్ని అమ్మే సమయంలో మాత్రం ఏపీఐఐసీ ఇచ్చిన రిబేటును తిరిగి చెల్లించాలనే షరతు అమలవుతోంది.


ఏపీఐఐసీ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమ


ఎస్ఎంఎస్ఈలోని సంతోష్ ఫుడ్ ప్రాజెక్ట్స్

నలుగురికి ఉపాధి కల్పించాలనే..



నేను డిగ్రీ దాకా చదివి సొంతంగా పరిశ్రమను పెట్టాలని అనుకున్నా. మాకు అవగాహన ఉన్న ఫుడ్ ప్రొడక్టు కంపెనీపై రూ.2కోట్ల పెట్టుబడి పెట్టా. సరుకు నాణ్యంగా ఉండడంతో వ్యాపారం బాగుంది. నా దగ్గర 15 మంది పని చేస్తున్నారు. ప్రభుత్వం నాకు తగినంత ప్రోత్సాహాన్ని అందించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నాలుగురోడ్లు వద్ద కావాల్సినన్ని స్థలాలున్నాయి. పరిశ్రమల స్థాపనకు సీడీపీ (సెంట్రల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు) ద్వారా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

\- జి.సంతోష్‌కుమార్,
సంతోష్ ఫుడ్ ప్రొడక్ట్స్, పలమనేరు